

> కాల ప్రవాహంలో మరో సంవత్సరం కలిసిపోతోంది. కొత్త సంవత్సరానికి కోటి ఆశలతో స్వాగతం చెప్పేందుకు ప్రజలు సిద్ధమతున్నారు. ఈ యేడు రాజకీయంగా, సాంస్కృతికంగా, అభివృద్ధిపరంగా పలు సంఘటనలు జరిగాయి. వీటిని ఒకసారి 'యాది' చేసుకుందాం.. ఈ సంవత్సరం పలు రంగాల్లో జరిగిన సంఘటనలు, ఆసక్తికర పరిణామాలను 'ఆంధ్రజ్యోతి' మీకు అందిస్తోంది...





రాజకీయంగా కీలక పరిణామాలు


- అధికారంలోకి కాంగ్రెస్
- జోరు తగ్గిన బీఆర్ఎస్
- ఎంపీ ఎన్నికలతో సత్తా చాటిన బీజేపీ
- పోటాపోటీగా కార్యక్రమాల నిర్వహణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

దశాబ్ద కాలంపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికలు చేదు అనుభవం చవి చూపాయి. కూలబడ్డ చోటే కుదురుకొని లేచి నిలబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 2023 సంవత్సరం చివరి నెలలో వెలువడ్డ ఫలితాలు కొత్త సంవత్సరమైన 2024లో కొత్త రాజకీయాలకు తెర తీశాయి. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సత్తా చాటుకోలేక పోయినా గౌరవ ప్రదమైన స్థానాలనే గెలుచుకున్నది. బీఆర్ఎస్ పార్టీ తన స్థానాలను కాపాడుకోలేక పోయింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒకే స్థానానికి పరిమితమైపోగా 12 స్థానాలను దక్కించుకున్న బీఆర్ఎస్ అధికారాన్ని చేపట్టి పాలనను అందించింది. 2023 చివరిలో జరిగిన ఎన్నికల్లో పరిస్థితులు తారుమారయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఐదు స్థానాలతో సరిపెట్టుకోవలసి వచ్చింది. ఇటీవల జగిత్యాల శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో తొమ్మిది స్థానాలతో కాంగ్రెస్ అధికార పార్టీగా ఏడా దిగా పాలనను అందించింది.

జిల్లా నేతలకు కీలక పదవులు

కరీంనగర్ జిల్లా పరిధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చెరి రెండు స్థానాలను దక్కించుకున్నాయి. కరీంనగర్, హుజురాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి గెలుపొందారు. చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన మేడిపల్లి సత్యం, డాక్టర్



కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. ఈ జిల్లాలోనే ఉన్న సైదాపూర్, చిగురు మామిడి మండలాలు హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందగా, ఆ నియోజకవర్గంలో కరీం నగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రివర్గంలో బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి వ్యవహరిస్తు న్నారు. పొన్నం ప్రభా కర్ నేతృత్వంలో జిల్లాలో కాంగ్రెస్ ఏడాది పాలనను అందించి ఆరు గ్యారెంటీ పథకాలను అమల్లోకి తెస్తోంది. ఈయేడాది కాలంలో జిల్లాలోని రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన నేరెళ్ల శారదను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవి వరించింది. జిల్లా మొత్తానికి విస్తరించిన శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (సుడా) చైర్మన్‌గా జిల్లా కేంద్రా నికి చెందిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి నియమితులయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన సత్తు మల్లేశం బాధ్యతలు చేపట్టారు. మానకొండూర్ నియోజకవర్గంలో మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా మర్రి ఓదెలు, బెజ్జంకి మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా పులి కృష్ణ, ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా ఐరెడ్డి చైతన్య నియమితు లయ్యారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఐదు మార్కెట్ కమిటీలకు కొత్త అధ్యక్షులు వచ్చారు.



చొప్పదండి ఎంఎంసీ చైర్మన్‌గా కొత్తూరి మహేశ్, గోపాల్‌రావుపేట చైర్‌పర్సన్‌గా బొమ్మరవేని తిరుమల, మల్యాల మార్కెట్ చైర్‌పర్సన్‌గా బత్తిని మల్లేశ్వరి, గంగాధర చైర్‌పర్సన్‌గ ఆ జాగిరపు రజిత, బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోయిని ఎల్లేశ్ యాదవ్ బాధ్య తలు చేపట్టారు. హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా గూడూరి రాజేశ్వరి, జమ్మికుంట మార్కెట్ చైర్‌పర్సన్‌గా పుల్లూరి స్వప్న నియమితుల య్యారు. పుల్లూరి స్వప్న బీసీ వర్గానికి చెందిన వారని ఆమెను ఎస్సీ రిజర్వు చేసిన జమ్మికుంట మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా నియమించడానికి వీలు లేదని కొందరు కోర్టుకు వెళ్లడంతో ఆమె బాధ్య తలు చేపట్టలేక పోయిమమారు. కరీంనగర్ నియోజక వర్గంలో మార్కెట్‌కమిటీకి చైర్మన్‌ను నియమించలేదు.

మూడు పార్టీలు.. పోటాపోటీగా..

అసెంబ్లీ ఎన్నికల్లో చెరి రెండు స్థానాలను దక్కించు కున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వా..నేనా అన్నట్లు రాజకీయాలు నిర్వహిస్తూ వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో చేదు ఫలితాలను చవిచూసిన బీజేపీ 2024 మే నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తన సత్తా చాటుకున్నది. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్ 2,25,209 ఓట్ల మెజార్టీతో గెలుపొంది కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లోనూ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు దీటుగా బీజేపీ ఎదిగింది. దీంతో ఈ మూడు పార్టీలు జిల్లాలో ప్రధాన పక్షాలుగా పోటాపోటీ రాజకీయాలు చేస్తున్నాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఆధిపత్యాన్ని చాటుకోవడానికి మూడు పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి.

అన్ని పార్టీలదీ.. అదే పరిస్థితి

ఉమ్మడి జిల్లా పరిధిలో మంత్రులుగా డి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. వీరిలో శ్రీధర్‌బాబు పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జిగా, పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్నారు. కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని నియ మిం

మిగతా 8వ పేజీలో.....

నగరంలో పెట్రోలింగ్ ముమ్మరం

- న్యూ ఇయర్ సందర్భంగా నాలుగు అంచెల్లో నిర్వహణ
- రోడ్లపై బర్త్‌డే వేడుకలకు చెక్



అనుమానితులను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్)

కరీంనగర్ క్రైం, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలకు సన్నద్ధమవుతున్న వేళ ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఇటీవల నగరంలో రోడ్లపై బర్త్‌డే వేడుకలను నిర్వహించడం పెరిగిపోయింది. ఈ వేడుకల్లో శృతి మించి నృత్యాలు చేయడం, మద్యం మత్తులో గొడవలు పడటం, మారణాయుధాలను ప్రదర్శించటం వంటివి చోటు చేసుకుంటుండంతో సీపీ అబిషేక్ మొహంతి చర్యలకు ఉపక్రమించారు. నగరంలోని ప్రధాన రహదారులు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, ముఖ్య కూడళ్లలో కొందరు యువకులు గుంపులు గుంపులుగా జమకూడడం, గంజాయి, మద్యం మత్తులో గొడవలకు దిగడం వంటివి జరుగుతు న్నాయి. వీటన్నింటిని అరికట్టేందుకు రాత్రి 9 గంటల నుంచి తెల్లవరు జాము వరకు నగరమంతటా పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశారు. ఇది వరకు ఒక సీఐ లేదా ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండేవారు. 10 రోజులుగా నాలుగు అంచెల్లో నైట్ డ్యూటీ ఆఫీసర్, నైట్ రౌండ్ ఆఫీసర్, నైట్ పెట్రోలింగ్ ఆఫీసర్, నైట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి రోడపై, కూడళ్లలో గుంపులుగా కనిపించినవారిని పట్టుకుని కేసులు నమోదు చేసి, కౌన్సెలింగ్ ఇస్తున్నారు. నలుగురు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో నాలుగు పోలీసు బృందాలు నగరమంతటా రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు బ్రీత్ ఎనలైజర్ పరికరాలతో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు, ఫింగర్‌ప్రింట్ డివైజ్‌తో పాత నేరస్థుల తనిఖీలు, వాహనాల తనిఖీలు, బస్టాండ్‌లో ఆకస్మికంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ధ్రువ పత్రాలు లేని, నంబర్‌ప్లేట్లు లేని వాహనాలను పట్టుకుని స్టేషన్లకు తరలించి వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు యువకులు మద్యం సేవిస్తూ రోడ్లపై నృత్యాలు చేయటం, వాహనాలతో వేగంగా వెళ్లటం, ప్రమాదాల బారిన పడడం తరచుగా జరుగుతుండేది. ఇటువంటి సంఘటనలు జరుగకుండా పోలీస్ కమిషనర్ ముందస్తు చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై అవసరం లేకుండా సంచరిస్తున్న వ్యక్తులను పట్టుకుని స్టేషన్లకు తరలిస్తూ కౌన్సెలింగ్ ఇస్తున్నారు. రెండోసారి అదే వ్యక్తి కనబడితే కేసులు నమోదు చేస్తున్నారు.



బస్టాండ్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్)



ర్యాలీలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సీపీఐ కార్యకర్తలు,

సీపీఐది త్యాగాల చరిత్ర

- జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

గణేశ్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారతదేశ గడ్డపై మహోజ్వల పోరాటాల, త్యాగాల చరిత్ర కలిగినది సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లోని గీతా భవన్ చౌరస్తా నుంచి రెడ్ షర్ట్ వలంటీర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ పార్టీ పతాకాన్ని మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. పలువురు నాయకులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వెంకటస్వామి మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. వేలాదిమంది అమరుల త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు. ఈ వంద సంవత్సరాల ఉద్యమాలను, పోరాటాలను, విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, బోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, పంజాల శ్రీనివాస్, నలువాల సదానందం పాల్గొన్నారు.



కవాతు చేస్తున్న సీపీఐ నాయకులు

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి



హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్‌కుమార్

హుజూరాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. హుజూరాబాద్‌లో పూలే జ్ఞాన కేంద్రం పేరిట ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ పోస్టర్‌ను ఆయన గురు వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లా డుతూ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జనవరి 20న ఈ కోచింగ్ సెంటర్‌ను హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న పేద బీసీ విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కరీం రాజు, నాయకులు కుడికల భాస్కర్, శ్రీనివాస్, సంపత్, కుమార్, రమేష్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

సుభాష్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కో రుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న సమ్మె కొనసా గుతోంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇచ్చిన హామీని నెర వేర్చాలని కోరారు. తమ ప్రధాన డిమాండ్లైన మినిమమ్ పే స్కేలు, జీవిత బీమా, హెల్త్‌కార్డులు, మ హిళ ఉద్యోగులకు 108 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెల వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన కుటుంబాలకు 15 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి మహేశ్, ఉపాధ్యక్షులు రమేశ్, రవిచంద్ర, బి శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం అజిత, బి రమాదేవి, ఎన్ పూర్ణిమ, గౌతమి, పి మాదవి, పి కిరణ్‌జ్యోతి, ఎం స్వప్న, ఏ సునీత, పి మధులత, వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి రమేశ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో టీపీటీఎఫ్ ధర్నా

కరీంనగర్ టౌన్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం హైదరా బాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నాలో జిల్లా నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, కొలుగూరి కిషన్‌రావు, ఉపాధ్యక్షుడు ఎస్ రామస్వామి పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో జరిగిన టీపీటీఎఫ్ ధర్నాలో పాల్గొన్న సంఘం జిల్లా బాధ్యులు

ఎల్ఎండీ నుంచి నీటిని విడుదల చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మిల్కూరి వాసుదేవరెడ్డి.

జమ్మికుంట, డిసెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): యాసంగి సీజన్‌కు ఎల్ఎండీ నుంచి సాగునీరును వెంటనే విడువల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ వరి రైతులు నాట్లు వేసుకునేందుకు మానేరు డ్యామ్ ద్వారా నీటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. నారుమళ్లు ముదురి పోతున్నాయని, దీనివల్ల దిగుబడి తగ్గే అవకాశాలు ఉందన్నారు. ఎల్ఎండీలో 23టీఎంసీలకు పైగా నిల్వ నీరు ఉన్నప్పటికి సాగునీరు విడుదల చేయడం లేదని విమర్శించారు. రెండు రోజుల్లో నీటి విడుదల చేయకుంటే కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎగువ ఆయకట్టుకు ఎస్సారెస్పీ ద్వారా నీరు విడుదల చేస్తున్నప్పటికి దిగువ మానేరు రైతాంగం సాగునీటి కోసం ఇబ్బంది పడతున్నారన్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా వ్యవహరిస్తున్న ఎస్సారెస్పీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన పేదలను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు శీలం ఆశోక్, చెల్పూరి రాములు, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్యం

- రద్దీగా మారుతున్న మైదానాలు
- వాకర్స్ క్లబ్‌ల ఏర్పాటు

కరీంనగర్ స్పోర్ట్స్, ఆంధ్రజ్యోతి:



7

నేటి నుంచి రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

- ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- హాజరు కానున్న 33 జిల్లాల క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, ఆంధ్రజ్యోతి:

7

ఘనంగా అయ్యప్ప మండల పూజ



పూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, దీక్షాపరులు

కరీంనగర్ కల్చరల్, డిసెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని భగత్‌నగర్ జడ్పీవ క్వార్టర్స్ ఆవరణలోని అయ్యప్ప ఆలయం స్వామి నామ స్మరణలు.. శరణు ఘోషలు, భజనలు... కీర్తనలతో మార్మోగింది. గురువారం రాత్రి ఆలయంలో మండల పూజా మహోత్సవం, పడి పూజను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఈవో కొన్న కాంతారెడ్డి, దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాణం తీసిన విద్యుత్ కంచె

- విద్యుదాఘాతంతో మహిళ మృతి


రేణుక(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కోతుల బెడద నుంచి రక్షించుకునేందుకు ఇంటి చుట్టూ అమర్చిన విద్యుత్ తీగె ఆమె పాలిట మృత్యువైంది. విద్యుదాఘాతంతో గురువారం సిద్దాల రేణుక (36) మృతి చెందింది. ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో కోతుల బెడద అధికమవడంతో తాజా, మాజీ ఉప సర్పంచ్ బాలయ్య తన ఇంటి చుట్టూ విద్యుత్ తీగలను అమర్చాడు. ఇంటి వెనుక ఉన్న ఖాళీ స్థలంలో కూరగాయలను సాగు చేశాడు. అతని భార్య రేణుక సాగు చేసిన కూరగాయాల వద్దకు వెళ్లింది. ప్రమాదవశాత్తు తీగ తగిలి విద్యుదాఘాతానికి గురైంది. గమనించిన బాలయ్య చుట్టు పక్కల వారి సహాయంతో ఆమెను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయిందని నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు. మృతురాలికి భర్త బాలయ్య, కూతురు ప్రవళిక ఉన్నారు. సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి తదితరులు పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

గొల్లపల్లి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బీబీరాజ్‌పల్లె గ్రామంలో దొనకొండ గంగాధర్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని గురువారం బలవన్మరణం చెందినట్లు ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. గంగాధర్ కొంత కాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణం చెందాడు. మృతుడి తల్లి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

సిరిసిల్ల క్రైం, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని బీవై. నగర్‌కు చెందిన మార్గం మల్లవ్వ (75) అనే వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఈ నెల 17న ఇంట్లో వంట చేస్తుండగా చీరెకు మంటలు అంటుకొని గాయాలయ్యాయి. కాలిన గాయాలతో ఉన్న వృద్ధురాలిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె. కృష్ణ తెలిపారు.

యువకుడికి కత్తి పోట్లు

- డబ్బు పంపకంలో స్నేహితుల మధ్య గొడవ

జ్యోతినగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఎన్టీపీసీ ఆటోనగర్‌లో గురువారం ఎండి.గాలీబ్ అనే యువకుడు కత్తిపోట్లకు గురయ్యాడు. అదే కాలనీకి చెందిన ఫిరోజ్ అనే మరో యువకుడు గాలీబ్ కడుపులో కత్తితో పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాలీబ్‌ను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో అతన్ని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. ఎన్టీపీసీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆటోనగర్‌కు చెందిన గాలీబ్, ఫిరోజ్ స్నేహితులు. గతంలో ఇద్దరు యువకులు కొత్తగూడెంలో కలిసి పనిచేశారు. ఆ పనికి సంబంధించిన డబ్బుల పంపకం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తనకు ఇంకా కొంత డబ్బు రావాలని ఫిరోజ్‌ను నిలదీయడంతో రెండు రోజులుగా ఇద్దరి మధ్య గొడవ మరింత పెరిగింది. ఈ క్రమంలో ఫిరోజ్ కోపంతో గాలీబ్‌పై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

సిరిసిల్ల క్రైం, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన సిరిగిరి దేవవ్వ (40) అనే మహిళ అదృశ్యమైనట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కె. కృష్ణ గురువారం తెలిపారు. ఈ నెల 24న బయట పని ఉందని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఆమె మరిది సాగర్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు. అదృశ్యమైన మహిళ చామన చాయ రంగు కలిగి ఉండి నీలి రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉందని తెలిపారు. ఆచూకీ తెలిస్తే 8712656366 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వేర్వేరు చోట్ల ప్రమాదం.. ముగ్గురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా పరిధిలో గురువారం వేర్వేరు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని బుధవారం రాత్రి జరగిని రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. వెంకటేశ్ విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై వెంకటాపూర్‌కు వస్తున్న క్రమంలో డీసీఎం వ్యాను వెనుక నుంచి ఢీకొట్టి వెళ్లింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో ..

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు26(ఆంధ్రజ్యోతి): దుమాల గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేములవాడ మండలం లింగంపల్లికి చెందిన వ్యక్తి లింగంపల్లి రాజుకు తీవ్ర గాయలయ్యాయని ఎస్ఐ రమాకాంత్ గురువారం తెలిపారు. లింగంపల్లి గ్రామానికి చెందిన రాజు తన బైక్‌పై ఈ నెల 25న ఎల్లారెడ్డిపేటలోని ఓ శుభకార్యానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో కోళ్ల వ్యాను ఢీకొట్టిందని చెప్పారు. తీవ్ర గాయలపాలైన రాజును రీంనగర్‌కు తీసుకెళ్లారని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తు న్నామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

కారును లారీ ఢీకొన్న ప్రమాదంలో..

మానకొండూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో గురువారం కారును లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అజయ్ తన కారులో మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో జరిగిన వివాహానికి హాజరయ్యాడు. కారులో పెట్రోల్ నింపుకునేందుకు వెళ్తుండగా రోడ్డు నిర్మాణానికి మట్టిని తరలిస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నడకతో ఆరోగ్యం

- రద్దీగా మారుతున్న మైదానాలు
- వాకర్స్ క్లబ్‌ల ఏర్పాటు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జీవన విధానం యాంత్రికంగా మారడంతో తగిన వ్యాయామం లేక చాలా మంది బీపీ, షుగర్, స్థూలకాయం లాంటి రుగ్మతల బారిన పడుతున్నారు. అలుపెరుగని పనులు, గాడి తప్పుతున్న ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం వంటివి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. వీటికి విరుగుడుగా సంపూర్ణ ఆరోగ్యానికి దివ్య ఔషధంగా నడక ఉపకరిస్తుంది. నడక మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, మానసిక ఒత్తిడి, రక్తపోటు, స్థూలకాయం, కొవ్వును తగ్గించి జీవిత కాలాన్ని పెంచుతుంది. దీంతో పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా నడకను జీవితంలో ఒక భాగంగా చేసుకుంటున్నారు. 35 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు నడకపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దీంతో మైదానాలు, రోడ్లు ఉదయంపూట వాకర్లతో రద్దీగా మారుతున్నాయి. వీరికితోడు వివిధ మైదానాల్లో వాకర్స్ క్లబ్‌ల ఏర్పాటుకు నోచుకున్నాయి. నడకతోపాటు ఆరోగ్యంపై అవగాహనను పెంచి ఆరోగ్యవంతమైన జీవనం అందించేందుకు వాకర్స్ క్లబ్‌లు కృషి చేస్తున్నాయి. చలికాలంలో లావెక్కేందుకు ఎక్కువ అవకాశాలు ఉండడంతో దీనిని నివారించేందుకు నడక ప్రారంభిస్తే మంచిది.




వాకింగ్ చేస్తున్న నగరవాసులు

● వాకింగ్‌తో లాభాలు

దేహదారుడ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్రకు ఉపకరిస్తుంది. అధిక బరువును, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మధుమేహం, గుండె జబ్బులు అదుపులోకి వస్తాయి. కీళ్లు బలపడతాయి. రక్త ప్రసరణ వేగవంతం అవుతుంది. సంపూర్ణ ఆరోగ్యానికి ఉదయాన్నే మంచి నీటిని ఎక్కువగా తాగాలి. ఆహారంలో ఉప్పు, ఆయిల్ మోతాదు తగ్గించాలి. ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఇంట్లోని వారంతా ఆనందంగా ఉంటారు. మహిళలు వాకింగ్ చేయడం వలన మోకాళ్ల నొప్పులను దూరం చేయవచ్చు. వీలైనంతవరకు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తే ఆరోగ్యానికి మంచిది. వాకింగ్‌కు షూ తప్పనిసరిగా వేసుకోవాలి. రహదారులపై వాకింగ్ కంటే వీలైతే మైదానాలలోనే చేయడం మంచిది. నడిచేటప్పుడు శ్వాస నియంత్రణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

నూతన ఉత్సాహం కలుగుతుంది



-మధుసూదనాచారి, వాకర్స్ క్లబ్ కార్యదర్శి

వాకింగ్‌తో ఎప్పుడూ నూతన ఉత్సాహంగా కలుగుతుంది. నడవని రోజు అసౌకర్యంగా ఉంటుంది. ఉదయమే ఏకాగ్రతతో నడవడం వలన నెగిటివ్ ఆలోచనలు దరిచేరవు. 20 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వాకింగ్ చేస్తున్నాను. వాకింగ్‌తోపాటు షటిల్, వాలీబాల్ లాంటి క్రీడలు ఆడుతుంటా.

నడక దివ్య ఔషధం



-ఆది శ్రీనివాస్, వ్యాపారవేత్త

నడక ఒక దివ్య ఔషధంగా ఉపయోగపడుతుంది. నడకను నా జీవితంలో ఒక భాగంగా చేసుకున్నా. 15 సంవత్సరాలుగా ప్రతి రోజు వాకింగ్ చేస్తున్నా. గతంలో కీళ్ల నొప్పులు ఉండేవి. ప్రస్తుతం అవేమీ లేవు. షుగర్, బీపీ నార్మల్‌గా ఉన్నాయి.

వ్యాధులు దరిచేరవు



- విద్యాసాగర్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి

ఆరోగ్యంగా జీవించడానికి, ఆనందంగా ఉండడానికి నడక ఎంతో ఉపయోగపడుతుంది. చాలాకాలంగా ప్రతిరోజు కనీసం 45 నిమిషాలైనా వాకింగ్ చేస్తున్నా. దీంతో బీపీ, షుగర్ లాంటి సమస్యలు తగ్గిపోతున్నాయి. ప్రతి ఒక్కరూ నడవడం వల్ల కీళ్లు బలపడతాయి.

అధిక బరువును తగ్గిస్తుంది



- బాబా సలీంబేగ్, వ్యాపారవేత్త

నడక సర్వరోగ నివారిణిగా పనిచేస్తుంది. అధిక బరువును, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. 20 సంవత్సరాలుగా వాకింగ్ చేస్తున్నా. ఒళ్లు నొప్పులు, బద్ధకం పూర్తిగా పోయింది. బీపీ, షుగర్ నార్మల్‌గా ఉంటున్నాయి. వాకింగ్ చేయనప్పుడు బద్ధకంగా ఉంటుంది. ॥

జగిత్యాలలో చోరీ

జగిత్యాల క్రైం, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని సంతోష్‌నగర్‌లో గురువారం చోరీ జరిగింది. గుర్తు తెలియని దొంగలు నీలగిరి ప్రవీణ్ అనే వ్యక్తి ఇంటిలోకి చొరబడి బీరువా తలుపులు పగులగొట్టి మూడు తులాల బంగారు ఆభరణాలు అపహరించుకవెళ్లారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆలయంలో చోరీకి యత్నం

చందుర్తి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బండపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. ఆలయంలో ఉన్న హుండీని దొంగలు ఇనుప రాడ్డు, సెత్తెతో పగుల గొట్టేందుకు యత్నించారు. హుండీ పగలక పోవడంతో ఇనుప రాడ్డు, సుత్తె అక్కడే వదిలివెళ్లారు. ఈ సంఘటనపై అర్చకులు కొదంగుల్లా శ్రీకాంతాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డిల ఫిర్యాదు మేరకు పోలీసులు ఆలయానికి చేరుకుని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అంజయ్య తెలిపారు.

పోలీసులపై దాడి

- ఒకరిపై కేసు నమోదు

చొప్పదండి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చొప్పదండిలో పోలీసులపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదయింది. చొప్పదండిలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. బందోబస్తు కోసం ఇద్దరు పోలీసులు అక్కడికి వచ్చారు. గుమ్లాపూర్‌కు చెందిన మండల శ్రీనివాస్ మద్యం మత్తులో పోలీసులపై దాడి చేశాడు. సమాచారం అందుకున్న ఎస్సై అనూష అక్కడికి రాగా ఆమెపై కూడా దాడి చేశాడు. పోలీసు వాహనంపై బండరాళ్లతో దాడిచేసి అద్దం పగులగొట్టాడు. కానిస్టేబుల్ నరసింహకు గాయాలయ్యాయి. శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనూష తెలిపారు.

యువతికి గాయాలు

రాయికల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణ శివారులో ఆర్టీసీ బస్సులో నుంచి ప్రమాదవశాత్తు కింద పడి యువతికి గురువారం గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. జగిత్యాల నుంచి రాయికల్ మీదుగా నిర్మల్, ఖానాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు (టీఎస్ 02 యూఏ 2995)లో గేటు వద్ద నిలబడిన అంజలి అనే యువతి ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రాజన్న ఆలయ హుండీలకు భద్రత కరువు

- నిండిన హుండీలు
- నగదు చోరీ చేసిన బాలురు
- భద్రత ఏర్పాటు చేయాలని వినతి

వేములవాడ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలోని హుండీలకు భద్రత కరువైంది. ఇటీవలి కాలంలో హుండీలు నిండిపోయాయి. దీంతో ముగ్గురు బాలురు నాలుగు రోజులుగా హుండీలోని నగదును చోరీ చేసినట్లు ఆలయ ఉద్యోగులు గుర్తించారు. రాజన్న ఆలయ గర్భగుడిలో నాలుగు పెద్ద హుండీలు, ఎనిమిది చిన్న హుండీలు ఏర్పాటు చేశారు. ఇటీవల భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో హుండీలు నిండిపోయాయి. గర్భగుడిలోకి వెళ్లే ప్రధాన ద్వారం సమీపంలో కుడివైపు ఏర్పాటు చేసిన హుండీలోని డబ్బులను ముగ్గురు బాలురు చేతి ద్వారా తీయడం బుధవారం సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. సిబ్బంది గుర్తించి బాలురను పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించగా బాలుర వద్ద రూ. 28 వందల నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఆదివారం కూడా చేతివాటం ప్రదర్శించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

● వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 36 సీసీ కెమెరాలు ఉన్నాయి. భక్తులు ఎక్కువ సంచరించే ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆలయాధికారులు చెబుతు న్నప్పటికీ నగదు చోరీ జరగడం కలకలం సృష్టిస్తుంది. 36 సీసీ కెమెరాల్లో కొన్ని పనిచేయడం లేదని ఎస్‌పీఎఫ్ సిబ్బంది తెలుపగా ఆలయాధికారులు అన్ని పనిచేస్తున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి హుండీలకు పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ


రాజన్న దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు

వేములవాడ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. రెండు రోజులు సెలవులు కావడంతో ఆలయానికి గురువారం భక్తుల రద్దీ మరింత పెరిగింది. రాజన్న దర్శనం కోసం భక్తులు తెల్లవారు జామునే ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించారు. ధర్మదర్శనం క్యూలైన్‌లో వెళ్లే భక్తులకు, కోడెమొక్కు క్యూలైన్‌లో వెళ్లిన భక్తులకు సుమారుగా రెండు గంటల సమయం పట్టింది. శీఘ్ర దర్శనం, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు శ్రీపార్వతిప రమేశ్వరులను దర్శించుకుని తరించారు. అనంతరం రాజన్నకు కోడెమొక్కును చెల్లించుకుని అనుబంధ ఆలయాల్లో ప్ర త్యేక పూజలో పాల్గొన్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఏఈవో శ్రావణ్, సూపరిండెంట్ తిరుపతి రావు, రాజేందర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాజన్న ఆలయ పరిసరాల్లో సంప్రోక్షణ

- ఆలయ అర్చకులచే పుణ్యవచనము

వేములవాడ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో మాంసాహారంతో కూడిన ఆహార ప్యాకెట్లు పట్టుబడటం కలకలం సృష్టించింది. దీనిపై బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూపరిండెండెంట్ వరి నర్సయ్య ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ పశ్చిమం వైపు గల ఖాళీ స్థలంలో సంప్రోక్షణ నిర్వహించి శుద్ధి చేశారు. అంతే కాకుండా ఆలయంలో పుణ్యవచనం చేపట్టినట్లు తెలిపారు.


రాజన్న ఆలయ పరిసరాల్లో సంప్రోక్షణ చేస్తున్న అర్చకులు

అంజన్న భక్తుల కోసం వీల్ చైర్స్ అందజేత


వీల్ చైర్స్ అందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మల్యాల, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చే దివ్యాంగుల భక్తుల సౌకర్యార్థం కరీంనగర్ లయన్స్ క్లబ్ దాతలు యూఎస్ఏలో ఉండే గూడ హర్షిత్‌రెడ్డి సహకారంతో గురువారం ఆరు వీల్‌చైర్స్ అందజేశారు. స్వామి వారి దర్శనం కోసం దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి వీల్‌చైర్స్ అందిం చినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పర్య వేక్షకులు చంద్రశేఖర్, ఉపప్రధానర్చకులు చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి, ధర్మేందర్‌తో పాటు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శరత్‌కృష్ణ, గవర్నర్ సురేశ్, సెక్రటరీ శివకాంత్, రాంబాబు, రాజేందర్, వేణు, చక్రపాణి పాల్గొన్నారు

● బుల్లితెర నటుల పూజలు

కొండగట్టు ఆంజనేయస్వామిని గురువారం పలువురు బుల్లితెర నటులు దర్శించుకున్నారు. ఫిష్ వెంకట్‌తో పాటు పలువురు అంజన్నను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గంభీరావుపేట డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) ముస్తఫానగర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. సమాచారం మేరకు గాలించి ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 8,850 నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

నాలుగేళ్లుగా నిలిచిన 'అమ్మ ఒడి'

- లబ్ధిదారులకు అందని డబ్బులు
- ఆసుపత్రి చుట్టూ ప్రదక్షిణలు



కళ్యాణ్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు చేయించుకున్న వారి కోసం ప్రవేశపెట్టిన 'అమ్మ ఒడి' నాలుగేళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు. ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగ శిశువు పుడితే రూ.12 వేలు ఇస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. అయితే నాలుగేళ్లుగా నిలిచిపోవడంతో లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు. ఖాతాల్లో డబ్బులు ఎప్పుడు వేస్తారంటూ ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. 2017లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం నాలుగు సంవత్సరాలు నిర్విరామంగా కొనసాగినా 2021 నుంచి బడ్జెట్ కేటాయించకపోవడంతో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం అయ్యే వరకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకుంటే అమ్మఒడి పథకం కింద మూడు విడతల్లో ఖాతాలో జమ చేసేవారు. 2001వరకు 8,622మందికి రూ.3.87కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. 2021 నుంచి ఇప్పటి వరకు 6,07మంది లబ్ధిదారులు అర్హులు కాగా, వారికి ఇప్పటి వరకు డబ్బులు జమ కాలేదు. డబ్బులు వస్తాయనే ఆశతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి చుట్టూ లబ్ధిదారులు రోజూ తిరిగిపోతున్నారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ సమాధానం చెప్పకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతు న్నారు.

గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకాన్ని యథావిధిగా కొనసాగి స్తున్నప్పటికీ బడ్జెట్‌లో మాత్రం నిధులు కేటా యించడం లేదు. ఇటీవల వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా అమ్మ ఒడి పథకంపై సమీక్షించినట్టు తెలిసింది. లబ్ధిదారులకు రావాల్సిన బకాయిలు. 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు మొత్తం 2,500 డెలి వరీలు కాగా, అందులో 2140మంది అర్హులయ్యారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు మొత్తం 2,368 డెలివరీలు కాగా, అందులో 1964మంది అర్హులయ్యారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మొత్తం 2,075 డెలివరీలు కాగా, అందులో 1414మంది అర్హులయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి నవంబరు 1 వరకు మొత్తం 1,089 డెలివరీలు కాగా, అందులో 589మంది అర్హులయ్యారు. మొత్తం 6,107మంది అర్హులయ్యారు. వీరికి రూ.7.63 కోట్లు లబ్ధిదారులకు బకాయి ఉంది. అమ్మ ఒడి పథకం ప్రవేశపెట్టిన తరు వాత ప్రభుత్వాసు పత్రుల్లో ప్రసవాల సంఖ్య భారీగానే పెరిగింది. నాలుగేళ్ల పాటు సజావుగా సాగిన ఈ పథకం 2021 నుంచి బడ్జెట్ కేటాయించకపోవడంతో బ్యాంకు ల్లో డబ్బులు జమకావడం లేదు. ఇప్పటి కైనా ప్రభుత్వం అమ్మ ఒడి పథకాన్ని యథా విధిగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న డబ్బులను వెంటనే జమ చేయాలని కోరుతున్నారు.

బీజేపీ నాయకులు అంబేద్కర్‌ను అవమానించడం సరికాదు


రామడుగు మండలం షానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సుంకె రవిశంకర్

రామడుగు, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకులు అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడడం సరికాదని స్వేరోస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని షానగర్‌లో గురువారం అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ప్రవీణ్‌కుమార్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ పాటుపడ్డారని చెప్పారు. అంబేద్కర్ విధానం ప్రతి గ్రామంలో విస్తరింపజేయాలన్నారు. బీజేపీ నాయకులు అంబేద్కర్‌ను ఇష్టానుసారంగా అవమానపరుస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ విధానాన్ని మానుకోవాలన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉన్న అమిత్‌షా అంబేద్కర్ విధానాలను తప్పుగా అభివర్ణించడం దుర దృష్టకరమని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోని ఎక్కడా లేని విధం గా సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం అభినందనీయని తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు పంకిటి శేఖర్, స్వేరో జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి మనోజ్‌కుమార్, నాగిశేఖర్, కొంకిటి శేఖర్, కలిగేటి కవిత, లక్ష్మణ్, గడ్డం నాగరాజు, కరుణాకర్, అశోక్, సుందరం, రమేశ్ పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

ధర్మారం, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినులు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్‌కుమార్ తెలిపారు. అథ్లెటిక్ విభాగంలో ఎంపికైన టీ మనోజ్ఞ, ఆర్ పవిత్ర, ఓ సౌజ్ఞశ్రీలు ఈనెల 31 నుంచి జనవరి 2 వరకు హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఫుట్‌బాల్ విభాగంలో ఎంపికైన బీ అక్షిత, జి అశ్విత, ఎం వైష్ణవి, హర్షినీ, రచనలు రంగారెడ్డి జిల్లా హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో ఈనెల 27 నుంచి 29 వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హ్యాండ్ బాల్ విభాగంలో ఎంపికైన వైశాలి ఈనెల 27 హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుండగా, సాఫ్ట్ బాల్ విభాగంలో బి వైష్ణవి మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నది. ఎంపికైన విద్యార్థినులను ప్రిని పాల్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, మేకల సంజీవ్ అభినందించారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు..

పెద్దపల్లి రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 హ్యాండ్‌బాల్ క్రీడాపోటీలకు పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సంయుక్త, స్వర్ణలతలు ఎంపికైనట్లు పీఈటీ సురేందర్ తెలిపారు. ఈనెల 27 నుంచి 30 వరకు హన్మకొండలో జరిగే సీఎం కప్ హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలో వీరు పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఉపాధ్యాయులు రామేశ్వర్, అశోక్, రాజేశ్వర్‌రావు, జ్యోతి, వాసంతి, మంజుల, శ్రీనివాస్ అభినందించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు..

ఇల్లంతకుంట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గాలిపెల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జెట్టి కీర్తన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు ఒక ప్రకటనలో తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న కీర్తనను ప్రధానోపాధ్యాయిణి పావణి, ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ సంపత్‌రావు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పద్మశ్రీనివాస్‌లు అభినందనలు తెలిపారు.

సీఎంకప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ..

చొప్పదండి, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్‌కుమార్ తెలిపారు. సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహిస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎంఈవో శ్రీనివాస్ అభినందించారు.

కర్రసాముతో స్వీయ రక్షణ



కర్రసాము శిక్షణలో మహిళలు, యువతులు

- ఆసక్తి చూపుతున్న యువతులు, మహిళలు
- స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు గ్రామాల్లో యువకులు మాత్రమే కర్రసాము నేర్చుకునేవారు. ఇప్పుడు మహిళలు, యువతులు, బాలికలు స్వీయ రక్షణ కోసం సంప్రదాయ కళైన కర్రసాములో శిక్షణ తీసుకుంటున్నారు. స్వీయ రక్షణతోపాటు శారీక ధృడత్వం, క్రమ శిక్షణ పెంపొందించుకోవడానికి కర్రసాము దోహదపడుతుంది. దీంతో పాఠశాలలకు వెళ్లే బాలికల నుంచి కళాశాలల యువతులు, ఉద్యోగాలు చేసే మహిళలు కర్రసాము నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థినులు పలు చోట్ల భౌతిక దాడులకు గురవుతున్న సందర్భాలు కన్పిస్తున్నాయి. ఇలాంటి సంఘటలు చోటు చేసుకున్నప్పుడు మహిళలకు స్వీయరక్షణ తప్పనిసరని భావిస్తున్నారు. తమను తాము కాపాడుకోవాలన్న ఆలోచనతో చాలా మంది ఆత్మరక్షణ కోసం కరాటే, కర్రసాము వంటివాటిల్లో శిక్షణపై ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చింది. ప్రతీ ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో సంస్థ ప్రతినిధులు తిరుమల, అన్నపూర్ణ పర్యవేక్షణలో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ కర్రసాములో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో బాలికలకు కర్రసాములో శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెపారు.



కర్రసాము ఆత్మరక్షణ
- కనుకుంట్ల సంజన, మెడికో, సిరిసిల్ల

కర్రసాము శిక్షణ మనకు ఆత్మరక్షణ. ఎవరో వస్తారని మనల్ని కాపాడుతారని ఎదురు చూసే బదులు కర్రసాము, కరాటే నేర్చుకుంటే మన రక్షణ మనమే చూసుకోగలం. ఆత్మరక్షణకు ఉపయోగపడే కర్రసాము విద్యను నేను నేర్చుకున్నాను. ఇతురులకు కూడా నేర్పిస్తున్నాను. ప్రస్తుత కాలంలో స్వీయరక్షణ తప్పనిసరి.

పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే
- తంపుల గీత, సెస్ ఉద్యోగి, సిరిసిల్ల

మనలో పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే. హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కర్రసాము నేర్చుకుంటున్నాను. మొదట్లో నాకు రాదేమో అనే సందేహం కలిగింది. ప్రస్తుతం రెండు కర్రలతో కూడా ఫైట్ చేస్తున్నాను. కర్రసాముతోనే నాలో ధైర్యం పెరిగింది.




కర్రసాముపై అవగాహన రావాలి
- కనుకట్ల తిరుమల, హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి

మహిళలు, యువతులు, బాలికలకు కర్రసాముపై అవగాహన రావాలి. జిల్లాలోని మహిళలకు, యువతులకు, బాలికలకు ఉచితంగా కర్రసాము నేర్పించాలన్న లక్ష్యంగా పని చేస్తున్నాం. నాలుగు నెలలుగా దాదాపు 200 మందికి శిక్షణ అందించాం. 2025 జనవరి నుంచి కళాశాలలోని బాలికలకు, యువతులకు కర్రసాము శిక్షణను ప్రారంభిస్తాం.

కర్రసాము ప్రత్యేక విద్య
- వడ్నాల శ్రీనివాస్, మాస్టర్, సిరిసిల్ల

కర్రసాము ప్రత్యేకమైన విద్య. ఆత్మరక్షణలో కర్రసాముకు తిరుగు లేదు. పేదవారికి ఎలాంటి ఖర్చులు లేని విద్య. ఆత్మరక్షణ కోసం కర్రసామును ప్రతీ ఒక్కరు నేర్చుకోవచ్చు. కర్రసాములో 14 రకాల ప్రక్రియలు ఉంటాయి. హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలు, యువతులు, బాలికలు నేర్చుకోవడం కోసం ఆసక్తి చూపుతున్నారు. ఆత్మరక్షణ కోసం అందరికీ నేర్పించాలనే సదుద్దేశంతో పని చేస్తున్నా.





కర్రసాము శిక్షణలో జంపు చేస్తున్న బాలిక



కర్రసాము చేస్తున్న యువతులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- మరో ముగ్గురికి గాయాలు



మంగ(ఫైల్)

బోయినపల్లి/ తిమ్మాపూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి సమీపంలో గురువారం ఉదయం డ్రైవర్ లారీని అజాగ్రత్తగా రోడ్డుపై పార్కింగ్ చేయగా కారు అదుపుతప్పి ఢీకొన్న ప్రమాదంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామానికి చెందిన మహిళ మృతి చెందింది. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి గాయాలవడంతో ఆసుపత్రికి తరలించారు. బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్‌గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాత్మానగర్‌కి చెందిన పోలావేణి గట్టు బాబు, అతడి భార్య పోలవేణి మంగ, మడిశెట్టి అశోక్, అతడి భార్య మడిశెట్టి అహల్య గురువారం తెల్లవారుజామున వేములవాడలో బంధువుల ఇంట్లో నిర్వహించిన శుభకార్యానికి కారులో వెళ్లారు. తిరిగి కారులో బంధువులతో కలిసి కరీంనగర్ వైపు వెళ్తున్నారు. వెంకట్రావుపల్లి సమీపాన ఓ లారీని డ్రైవర్ నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపాడు. కారును డ్రైవింగ్ చేస్తున్న గట్టు బాబు రోడ్డుపై నిలిపిన కారును గమనించకుండా వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న మంగ(50) మృతిచెందింది. గట్టుబాబు, అశోక్, అహల్యకు తీవ్ర గాయా లయ్యాయి. వీరిని కరీంనగర్‌కు తరలిం చారు. గట్టుబాబు, అశోక్‌ల పరిస్థితి విష మంగా ఉన్నట్లు కుటుంబీకులు తెలి పారు. గట్టుబాబు, అశోక్ ఇద్దరు బావ, బావ మరుదులు, ఇద్దరు అయ్యప్ప దీక్షలో ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఇల్లందకుంట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజేష్ (40) మృతి చెందాడు. ఎస్ఐ రాజకుమార్ వివరాల ప్రకారం.. రాజేష్ మద్యానికి బానిసై బుధవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. స్థానికులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

- ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- హాజరు కానున్న 33 జిల్లాల క్రీడాకారులు



వసతి సౌకర్యాలను పరిశీలిస్తున్న క్రీడా సంఘాల ప్రతినిధులు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి సీఎం కప్ జూడో పోటీలు శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించనున్నారు. అనంతరం మూడు రోజుల పాటు ఈ పోటీలను జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు, కోచ్, మేనేజర్లు, టెక్నికల్ అఫీషియల్స్, ఇతరులు మొత్తం 800 మంది హాజరుకానున్నారు. వీరందరికీ కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యువజన క్రీడాశాఖ, జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. పోటీల ప్రారంభోత్సవానికి కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అధికారులు హాజరుకానున్నారు. ప్రాంతీయ క్రీడా పాఠశాలలో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. మ్యాట్లతో కూడిన రెండు క్రీడా కోర్టులను ఏర్పాటు చేశారు.

● ఏర్పాట్లను పరిశీలించిన డీవైఎస్‌వో

సీఎం కప్ జూడో పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను గురువారం రాష్ట్ర జూడో సంఘం ప్రతినిధి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం ప్రతినిధులు తుమ్మల రమేశ్ రెడ్డి, కదారి అనంతరెడ్డి, డీవైఎస్‌వో వి.శ్రీనివాస్‌గౌడ్‌లు పరిశీలించారు. ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జూడో అకాడమీని, క్రీడాకారులకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను, భోజనశాలలను పరిశీలించారు. క్రీడాకారులకు చలికాలంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు ఉదయం అరటిపండు, గుడ్డు, అల్పాహారం అందించనున్నారు.

ఘనంగా నిర్వహిస్తాం



సీఎం కప్ జూడో పోటీలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ప్రాంతీయ క్రీడా పాఠశాలలో పోటీలను నిర్వహిస్తాం. రెండు కోర్టులను మ్యాట్లతో ఏర్పాటు చేశాం.

- జూడో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి

అన్ని ఏర్పాట్లు చేశాం



జూడో పోటీలను విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు, అధికారులు, టెక్నికల్ అఫీషియల్స్ కూడా హాజరవుతారు.

- డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్

ఏళ్లు గడుస్తున్నా.. కాలయాపనే

- కోట్లు వెచ్చించి రోళ్లవాగు ఆధునికీకరణ పనులు ప్రారంభం
- అప్పుడే బయటపడుతున్న నాణ్యతా లోపాలు
- రెవెన్యూ శాఖ నుంచి అటవీ శాఖకు భూముల అప్పగింత..



ఆధునీకరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాజెక్టు కట్ట

బీర్‌పూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీర్‌పూర్, ధర్మపురి మండలాల్లోని రైతులకు వరప్రదాయినిగా ఉన్న రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణ పనుల కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పనులు ప్రారంభించినప్పటికీ ఏళ్లు గడుస్తున్నా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీనికి తోడు అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల నాసిరకపు పనుల వలన అప్పుడే లోపాలు భయట పడుతున్నాయి. దీంతో రెండు మండలాల రైతులు తమకు సాగు నీరు అందకముందే కట్ట పనుల్లో పగుళ్లు వచ్చి దర్శనమివ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పనులు పూర్తి చేయడంలో అధికారుల, కాంట్రాక్టర్లు చెబుతున్న సాకులకు మరో అవకాశంగా అటవీ అనుమతులు రాకపోవడం కాలయాపనకు కలిసొస్తోంది..



నాసిరకపు కట్టపై ఏర్పడిన నెర్రెలు

బీర్‌పూర్, ధర్మపురి మండలాల రైతుల చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికరణ పనులు ఏళ్లు గడుస్తున్నా పూర్తికావడం లేదు. ఇప్పటికీ చివరి ఆయకట్టుకు నీరు చేరక రైతులకు సాగునీటి కష్టాలు తప్పడంలేదు. పనులు చివరి దశకు చేరుకున్నప్పటికీ రెండేళ్లుగా అటవీ అధికారుల అభ్యంతరాలతో తూములకు షట్టర్లు బిగింపు లేక నీటిని నిలువ చేయక చివరి గ్రామాలకు నీరందడం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇటీవల కొంత అటవీ అనుమతి పనులు వేగవంతమయ్యాయి. ప్రాజెక్టు ఆధునీకరణలో 810 ఎకరాలు ముంపునకు గురవుతుండగా 53 వేల చెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఆయా అటవీ భూములకు బదులు ఇతర మండలాల్లో ఎంపిక చేసిన 335 హెక్టార్ల రెవెన్యూ భూములను అటవీశాఖకు అప్పగించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయికి నివేదిక వెళ్లగా అక్కడి నుంచి అధికారులు పరిశీలనుకు రానున్నారు. ఆ తరువాత కేంద్రానికి అనుమతి కోసం పంపించనున్నారు. అయితే రెండేళ్లుగా తూముకు షట్టర్లు బిగించకపోవడంతో నీటిని నిలువ చేసుకునే అవకాశం లేకుండా పోతోంది. మిగులు పనులు చేపట్టకుండా అటవీ అధికారులు అడ్డు చెప్పడంతో పనులు నిలిచిపోయాయి. అటవీ అనుమతులు పూర్తయితే కానీ పనులు ప్రారంభించే వీలులేదు. ప్రస్తుతం యాసంగి పంటకు చివరి ఆయకట్టుకు నీరందించడం కష్టంగా మారనుంది.



మత్తడికి కుడి పక్కన భారీ వర్షాలకు కొట్టుక పోయిన కయ్యా

● అనుమతులు వచ్చేలోపు మిగులు పనులు చేపట్టాలి...

అటవీశాఖ అనుమతులు వచ్చేలోపు మిగులు పనులు చేపడితే యాసంగి పంటకైనా రైతులకు సాగునీరు అందించే అవకావంఉంటుంది. తూములు ఏర్పాటు చేసిన అధికారులు అటవీ అనుమతులు లేవని ఇప్పటివరకు షట్టర్లు ఏర్పాటు చేయక కాలయాపన చేస్తూ వస్తున్నారు. అనుమతులు ఆలస్యం అయితే ప్రాజెక్టులో నీరు అధికంగా చేరినప్పటికీ షట్టర్లు పైకి లేపి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉంటుంది. రుండవదిగా చెర్లపల్లి వైపు ఏర్పాటు చేసిన మత్తడికి కుడివైపున గతంలో వచ్చిన భారీ వర్షాల కారణంగా గండిపడి పూర్తిగా కొట్టుకు పోయింది. దీంతో పై నుంచి వచ్చే నీరు నిలువ ఉండే అవకాశాలు లేవు. మత్తడికి కుడివైపు తెగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించి నీరు నిలువ ఉండే విధంగా వెంటనే చర్యలు చేపడితే వచ్చే యాసంగికైనా రైతులకు నీరు అందించే అవకాశం ఉంటుంది. కట్టపై ఏర్పడుతున్న పగుళ్ల భారీ వర్షాలకు కృంగిపోయే ప్రమాదం ఉంది. గతంలో లాగే మళ్లీ ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు అధికారులు స్పందించి పగుళ్ల వచ్చిన ప్రాంతాన్ని పరిశీలించి తగు పరిష్కారాలు చేపట్టి భవిషత్తులో కట్టకు ముంపు లేకుండా చూడాలి.

ఆదాయ పన్ను పరిమితి రూ.15 లక్షలకు పెంచాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు గోవిందునాయక్

జగిత్యాల అర్బన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగస్తుల ఆదాయ పన్ను పరిమితి రూ.15 లక్షలకు పెంచాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గోవిందునాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం టీజీఎస్ జగిత్యాల జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 60 శాతంతో కూడిన పీఆర్‌సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సర్వీసు రూల్స్ రూపొందించి ఎంఈవో, డిప్యూటీ ఈవో డైట్ లెక్చరర్ పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలని కోరారు. అలాగే 24 సంవత్సరాల సర్వీసు పూర్తయినవారికి గెజిటెడ్ హోదా లభించని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కల్పించాలని డిమాండ్ చేశారు. సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన అన్నారు. ఈ సందర్భంగా సర్వ శిక్ష అభియాన్ సమ్మె దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, కార్యదర్శి జరుపుల గోవింద్, రమేష్ రాథోడ్, రఘు, ప్రకాష్, మోతీలాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ సమావేశానికి జీవన్‌రెడ్డికి ఆహ్వానం

జగిత్యాల, డిసెంబర్ 26 (ఆంధ్రజ్యోతి) కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో శుక్రవారం జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఆహ్వానం అందినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం తెలిపారు. జాతీయ స్థాయిలో పార్టీ పటిష్ఠతతో పాటు భవిష్యత్‌లో పార్టీ పరంగా తీసుకునే నిర్ణయాలను ఈ సమావేశంలో చర్చిస్తారని అలాంటి సమావేశానికి జీవన్‌రెడ్డిని ఆహ్వానించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టీ విక్రమార్కకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శతచండీ మహా సుదర్శన యాగం

మెట్‌పల్లి రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపేట గ్రామంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శతచండీ మహాసుదర్శన నారసింహ యాగాన్ని పురోహితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువరం ఉదయం నుంచి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలను చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీచక్రపాణి వామనాచార్యులు ఆధ్వర్యంలో నలభై మంది వేదపండితులతో నిర్వహించిన యాగంలో పెద్ద సంఖ్యలో భక్తులు తమ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. వేదపండితులు హరితీర్థస్వామి, చక్రపాణి వామనాచార్యుల వేదమంత్రోత్సవాల మధ్య యాగశాల ప్రవేశం, కర్మణ పుణ్యామండలము, దిక్ దేవతాస్థాపనములు, బ్రహ్మకలశ స్థాపనము, చండీపారాయణము, సుదర్శన పారాయణము, అగ్ని ప్రతిష్ఠా, హవనములు వంటి తదితర కార్యక్రమాలను భక్తులచే ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థం, అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ, గామాభివృద్ధి కమిటి నాయకులు, సభ్యులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో చండీయాగం నిర్వహిస్తున్న పురోహితులు

ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధం

-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి -ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు

కరీంనగర్ రూరల్/భగత్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని సీపీఐ పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. సీపీఐ 100వ ఆవిర్భావ వార్షికోత్సవాల సందర్భంగా కరీంనగర్ మండలం బొమ్మకల్ చౌరస్తాలోని కాల్వనర్సయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషి మరవలేనిదని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, నలువాల సదానందం, కరీంనగర్ మండల కార్యదర్శి సాయి వేణి రాజమల్లు, బొమ్మకల్ కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్, తంగెళ్ళ సర్పత్, సదయ్య, కె సతీష్, కె కొమురయ్య, సిహెచ్ మల్లయ్య, కె నర్సయ్య, ఏం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

●చిగురుమామిడి: సీపీఐ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వంద సంవత్సరాలుగా పార్టీ చేపట్టిన భూపోరాటాలు, ప్రజా సమస్యలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. మండలంలోని చిగురు మామిడి, రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, ముల్కనూరు, ఒగులాపూర్ తదితర గ్రామాల్లో సీపీఐ ఆద్వర్యంలో జెండాలను ఆవిష్క రించారు. ఆయా కార్యక్రమాల్లో అందె స్వామి, చాడ శ్రీధర్‌రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, బూడిద సదాశివ, నాగెల్లి లక్ష్మారెడ్డి, ముద్రకోల రాజయ్య, అందె చిన్నస్వామి, కూన లెనిన్, మండల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

●శంకరపట్నం: మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య పార్టీ జెండాను ఆవిష్క రించారు. కార్యక్రమంలో బాదుల్లా, రవి, సదానందం, వెంకటేశం, తిరుపతి, ఓదెలు, రామస్వామి పాల్గొన్నారు.




బొమ్మకల్‌లో సీపీఐ జెండా ఎగురవేస్తున్న జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్‌రెడ్డి, గోపాల్‌రావుపేటలో జెండా ఆవిష్కరణ

●గన్నేరువరం: మండల వ్యాప్తంగా సీపీఐ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యాక్రమాల్లో సీపీఐ మండల కార్యదర్శి అంజిరెడి, మండల సహాయ కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, గర్శకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

●రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట, రామడుగు, లక్ష్మీపూర్, గుండి గ్రామాల్లో సీపీఐ జెండా ఆవిష్కరిచారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

●సైదాపూర్: సైదాపూర్ మండల కేంద్రంలో సీపీఐ నాయకులు సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసీ, సీపీఐ జండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భత్తుల బాబు, నాయకులు ఒజ్జ కొమురయ్య, జడల రాజేశం, ఒడునాల వెంకటేష్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు అందజేత

సుభాష్‌నగర్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే మీల్స్ ఆన్ వీల్స్ కోసం క్లబ్ బాధ్యులు స్టీలు ప్లేట్లను అందజేశారు. బొమ్మకల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వెంగల్‌దాస్ అర్చన-శ్రీనివాస్‌ల పెళ్లి రోజు సందర్భంగా 100స్టీలు ప్లేట్లను అందజేశారు. కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ కిషన్, క్లబ్ అధ్యక్షుడు నరసింహరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వేం నరేందర్‌రెడ్డి జన్మదినం

కరీంనగర్ అర్బన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్నాసింగ్, ఎండీ తాజొద్దీన్, రమేష్, తిరుపతి, మూల జైపాల్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో వేం నరేందర్‌రెడ్డిని కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవం

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవాన్ని శుక్రవారం కళాభారతిలో ఘనంగా నిర్వహించనున్నారు. సమావేశానికి అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి హాజరుకానున్నారు. అకాడమీ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు జి కృపాదానం కోరారు.

బ్యాగ్ అప్పగింత

కరీంనగర్ క్రైం, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలకు చెందిన ప్రయాణికుడు ఇజరుల్లాఖ్ గురువారం ఆటోలో ప్రయాణిస్తూ తన బ్యాగ్‌ను కరీంనగర్‌లో మరిచిపోగా డ్రైవర్ మహ్మద్ సుల్తాన్ ట్రాఫిక్ ఎస్‌ఐ సురేందర్‌కు అప్పగించాడు. బ్యాగ్‌లో పాస్‌పోర్ట్‌తో పాటు సర్టిఫికెట్లు ఉండడంతో బాధితుడికి సమాచారం అందించి బ్యాగ్‌ను అప్పగించారు. బ్యాగ్‌ను నిజాయితీగా అప్పగించిన ఆటో డ్రైవర్ మహ్మద్ సుల్తాన్‌ను ఎస్‌ఐ సురేందర్ అభినందించారు.

నియామకం

గణేశ్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): శాతవాహన యూనివర్సిటీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న గంట కిరణ్మయిని ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యురాలిగా నియమించినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, టు ఏడీఈలు బంజారా శ్రీనివాస్ గౌడ్, లావణ్యలు తెలిపారు. బ్యాంక్ కాలనీ, గుండు హనుమాన్ ఆలయ ప్రాంతం, రెడ్డి ఫంక్షన్‌హాల్ ప్రాంతం, తేజ స్కూల్ ఏరియా, వావిలాలపల్లిలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. శివనగర్ ప్రాంతం, టెలిఫోన్ క్వార్టర్స్ ప్రాంతం, సప్తగిరికాలనీ, బతుకమ్మ కాలనీ, బైపాస్‌ప్రాంతం, సుభాష్‌నగర్, అంబేద్కర్ నగర్, శివాజీ నగర్, కిసాన్‌నగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

అపోలోరీచ్ ఆసుపత్రిలో అరుదైన చికిత్స

సుభాష్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని అపోలోరీచ్ ఆసుపత్రిలో అరుదైన న్యూరో చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ కృష్ణచైతన్య, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ఎన్నం హరికృష్ణ, న్యూరోసర్జన్ డాక్టర్ సుబ్రాత్ కుమార్‌సోరన్ తెలిపారు. గురువారం ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన శంకర్ బ్రెయిన్‌లో రక్తనాళాలు క్లాట్ ఏర్పడగా కుటుంబ సభ్యులు అపోలో రీచ్‌లో చేర్పించారు. ఆంజియోగ్రామ్ చేయగా 95శాతం మెదడు నరాల్లో బ్లాక్ ఉన్నట్లు గుర్తించి స్టంట్ వేసినట్లు తెలిపారు. శంకర్ కోలుకోగా మరుసటి రోజే డిశ్చార్జ్ చేశామని తెలిపారు. అరుదైన చికిత్స అపోలో రీచ్‌లో అందుబాటులో ఉందని ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ నాగసతీష్‌కుమార్ తెలిపారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు 'కోరా' విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీఎంకప్ హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని కోరా పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభచాటిన పాఠశాల విద్యార్థులు యోగేశ్వరి, సాయిశరణ్య, శ్రీహిత, పూజితలు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి సత్కరించారు.

క్రీడల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని పారమిత విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో భువన, సమిత్ నందన్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం గోపికృష్ణ తెలిపారు. విద్యార్థులను చైర్మన్ ప్రసాదరావు అభినందించారు.

తైక్వాండో పోటీలకు ఎస్వీజేసీ విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈ నెల 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎస్వీజేసీ జూనియర్ కళాశాల విద్యార్థిని దీప్తి ఎంపికైంది. ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సీఎం కప్ తైక్వాండో పోటీల్లో అండర్-42 కేజీ విభాగంలో దీప్తి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయిందని కోచ్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దీప్తిని కళాశాల యాజమాన్యం అభినందించింది.

డాక్టర్ ప్రదీప్‌కుమార్‌కు సన్మానం

సుభాష్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆసియా టుడే ఇండియా వారి ప్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డును లైఫ్‌లైన్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ అందుకోగా గురువారం నగరంలోని వాసవి వృద్ధాశ్రమ అధ్యక్షుడు కొండయ్య, ఆశ్రమ నిర్వాహణ కమిటీ బాధ్యులు తోట లక్ష్మణ్‌రావు, గంజి స్వరాజ్‌బాబు, వెంకటనర్సయ్య, నారాయణ, జిల్లా అంజయ్య తదితరులు ఘనంగా సత్కరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కరీంనగర్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం దుర్శేడ్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి గ్రామానికి చెందిన జోగినపల్లి రఘునందన్‌రావు తండి రామచంద్ర రావు పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయంగా కీలక పరిణామాలు

(5వ పేజీ తరువాయి)

చినా ఆయన పెద్దగా జిల్లాకు వచ్చింది లేదు. జిల్లా రాజకీయాల్లో పొన్నం ప్రభాకర్ కొంత చొరవ చూపిస్తున్నా పూర్తికాలపు మంత్రిగా ఎవరూ లేరు అనే అభిప్రాయం జిల్లా ప్రజల్లో, కాంగ్రెస్‌శ్రేణుల్లోనూ ఉన్నది. బీజేపీకి కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నీ తానే అయి వ్యవహరిస్తుండగా బీఆర్‌ఎస్ వ్యవహారాలు మాజీ మంత్రి గంగుల కమలాకర్ పర్యవేక్షి స్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మాత్రం సంపూర్ణ బాధ్యత వహించే వారు లేక పోవడంతో అధికారంలో ఉన్నా ఆ పార్టీశ్రేణుల్లో, ద్వితీయశ్రేణి నేతల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు ఉండగా హుజురాబాద్ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ చురుకుగానే వ్యవహరిస్తున్నారు. జిల్లా రాజకీయాలకు కేంద్రబిందువైన కరీంనగర్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇక్కడి నియోజకవర్గ ఇన్‌చార్జి తనను ఎవరూ పట్టించుకోవడం లేదని అసమ్మతి వ్యక్తం చేస్తూ సమావేశం నిర్వహించడం పార్టీలో కలకలం సృష్టించింది. ఆయనపై చర్య తీసుకోవాలని పార్టీలోని కొందరు సంతకాలు సేకరించి పీసీసీ అధ్యక్షుడికి పంపించారు. ఈ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీతో సహా ఏ నామినేటెడ్ పోస్టు భర్తీ కావడం లేదు. పై స్థాయి పోస్టులు మాత్రం పై స్థాయి నాయకుల అండదండలతోనే వచ్చాయి తప్ప ఇక్కడి నాయకుల ప్రమేయంలేదు.

● గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన

2024 జనవరి 29న సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దీనితో గ్రామీణ ప్రాంతాల్లో ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. మండల, జిల్లా పరిషత్‌ల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం జూలైతో ముగిసింది. వాటికి ఎన్నికలు నిర్వహించాల్సిఉన్నది. కొత్తపల్లి మున్సిపాలిటీని, ఐదు గ్రామపంచాయతీలను కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కొత్తగా మరో 10 గ్రామపంచాయతీలను కూడా ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదనలు పంపింది. ఈ సంవత్సరం ముగిసేలోగానే ఆ ఉత్తర్వులు కూడా వెలువడవచ్చని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభ



చేగుర్తి గ్రామ సభలో పాల్గొన్న ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలో చేగుర్తి గ్రామంలో ఉపాధిహామి సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు. తనిఖీ బృందం సభ్యులు గ్రామంలో ఉపాదిహామి పథకం నిధులతో చేపట్టిన పనులు, కలీలకు కల్పించిన పనిదినాలు, పనుల ప్రగతి వివరాల నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో యంపీఓ జగన్మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజమౌళి, టీఏ రమణ, డీఆర్‌పీలు, ఎఫ్ఏ సుజాత , ఉపాధిహామి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

కరీంనగర్ రూరల్, డిసెంబర్26(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలో సీఎం కప్ కు 40మంది క్రీడాకారులు ఎంపికవగా వారికి ఆర్డీవో మహేశ్వర్ క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రవీందర్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ అంకిత, ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, సూపరింటెండెంట్ సందీప్ పాల్గొన్నారు.

'పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి'

కరీంనగర్ టౌన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని పలు విద్యాసంస్థల్లో ఆయన పర్యటించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరోగ్య బీమా వర్తింపజేసేందుకు కృషి చేస్తానన్నారు.

నేడు లఘు చిత్రాల అవార్డుల ప్రదానోత్సవం

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ, తెలంగాణ లఘు చిత్రాల నిర్మాతల మండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి లఘు చిత్రాల అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కఫిసొ జిల్లా అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర అధ్యక్షతన ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ జి వెన్నెల, అతిథులుగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరవుతారని పేర్కొన్నారు.

వరి నాట్లకు మహారాష్ట్ర కూలీలు

-ఎలబోతారంలో 60మంది కూలీలు -ఎకరానికి రూ.5వేలు చెల్లింపు



ఎలబోతారం గ్రామంలో నారు పీకుతున్న మహారాష్ట్ర కూలీలు

కరీంనగర్ రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి నాట్లు వేసేందుకు కూలీల కొరత ఉండడంతో మహారాష్ట్ర నుంచి రప్పిస్తున్నారు. మండలానికి చెందిన కొందరు వ్యక్తులు మహారాష్ట్ర కూలీలకు ముందస్తుగా అడ్వాన్స్ ఇచ్చి కొంతమందిని మాట్లాడుకుని పనికి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం ఎలబోతారం, నగునూర్ శివారులో ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. ఎకరానికి గుత్తగా 5వేల రూపాయలు కూలి అందిస్తున్నారు. మున్ముందు డిమాండ్‌ను బట్టి రేటు కూడా పెరిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. ఎలబోతారం గ్రామంలో మహారాష్ట్రకు చెందిన నాలుగు బృందాలు చకచకా నాట్లు వేస్తున్నాయి. మహారాష్ట్రకు చెందిన ఒక్కో బృందం రోజుకు 3నుంచి 4ఎకరాల వరకు నాట్లు వేస్తోంది. మహారాష్ట్ర కూలీల వల్ల గ్రామాల్లో వరి నాట్లు తొందరగా అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ఇంకా పూర్తి స్థాయిలో వరి నాట్లు ప్రారంభం అయితే మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కూలీలు అధికంగా వస్తారని ఆయా గ్రామాల రైతులు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప శోభాయాత్ర

చొప్పదండి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో అయ్యప్ప శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ 10వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రాతఃకాలమున గణపతి పూజ హోమం, గోపూజ అనంతరం ధ్వజారోహణ అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాలు పంబారట్టు ఉత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు కోటిలింగాలలోని గోదావరి జలాలతో అయ్యప్పస్వామికి పంబారట్టు, నది స్నానం ఆచరించి పట్టణంలోని పురవీధులగుండా శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోలోజు చరణాచార్యులు, గురుస్వామి గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి'

సైదాపూర్, డిసెంబరు 26: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చేట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సైదాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. మాదిగలు అందరు ఒక్క తాటిపైకి వచ్చి మాదిగల ఐక్యతను చాటాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణకు మాల సోదరులు సహాకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పొడిశెట్టి వెంకట్‌రాజం, భత్తుల లక్ష్మినారాయణ, భత్తుల కొమురయ్య, మిట్టపెల్లి కిష్టయ్య, నమిండ్ల రవిందర్, అందె వెంకటేశ్వర్‌రావు, గాదపాక అశోక్, చంద్రమౌళి, వెంకటస్వామి, తిరుపతి, రవి, భువనచంద్ర, రవిందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన దొంత రమేశ్

హుజూరాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌కు చెందిన టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేశ్ గురువారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, తిరుమల శ్రీవారి పట్టు వస్త్రాలు, శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొమ్మటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్‌కృష్ణయ్యకు సన్మానం

గణేశ్‌నగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ సభ్యుడు ఆర్‌కృష్ణయ్యను హైదారాబాద్‌లో బీసీ నాయకులు కెశిపెద్ది శ్రీధర్ రాజు, రాచమల్ల రాజిరెడ్డి, దొగ్గలి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బీసీ కుల గణన, రిజర్వేషన్లపై చర్చించి రాజ్యసభలో ఆమోదం అయ్యేటట్లు చూడాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో గురువారం 'డ్రింకర్ సాయి' సినిమా పోస్టర్‌ను అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బసవరాజు శ్రీనివాస్, లహరిధర్, సతీష్, సాయిరాం, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పామరాజు విజయ్‌కుమార్, ఎర్రంశెట్టి మునీందర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మండల పూజ

జమ్మికుంట రూరల్, డిసెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజ ముగింపు ఉత్సవాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు 108కలశాలను నెత్తిన పెట్టుకోని అభిషేకం చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అయ్యప్పస్వామిని నవవిధ అభిషేకములతో అభిషేకించారు. మండల పూజ ముగింపు ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ముమ్మరంగా వరినాట్లు



మానకొండూర్‌లో వరినాటు వేస్తున్న మహిళలు

మానకొండూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి: మండలంలో యాసంగి వరినాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలో చెరువులు, కుంటలలో నీరు పూర్తి స్థాయిలో లేకపోవడంతో రైతులు లోయర్ మానేరు డ్యాం నీటిపై ఆధారపడి పంటను సాగు చేస్తున్నారు. లోయర్ మేనేరు డ్యాం నుంచి కాకతీయ కాల్వల ద్వారా ప్రతీ పంటకు సాగు నీటి సరఫరా చేయడంతో మండలంలో డీబీఎం 2నుంచి డీబీఎం 7వరకు కాకతీయ ఉపకాల్వల ద్వారా సాగు నీటి సరఫరా జరుగుతోంది. మండలంలో సుమారు 32వేల ఎకరాల సాగు భూమి ఉంది. కా గా యాసంగి పంటను సుమారు 25వేల ఎకరాలలో వరి పంటను సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ముంజంపల్లి, రంగపేట, మానకొండూర్, పచ్చునూర్, గంగిపల్లి, కొండపల్కల, మద్దికుంట, వేగురుపల్లి, అన్నారం, పచ్చునూర్, ఊటూర్, లక్ష్మీపూర్, వెల్ది, లింగాపూర్, దేవంపల్లి, లలితాపూర్ గ్రామాలలోని వ్యవసాయ బావులతో పాటు చెరువులు, కుంటలపై ఆధారపడ్డ రైతులు నారు పోశారు. వ్యవసాయ బావుల వద్ద వేసిన నారు నెల రోజులు కావడంతో ఆయా గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. జనవరి నెలాఖరు వరకు వరి నాట్లు పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



వీరవ్వ(ఫైల్)

చిగురుమామిడి, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుర్తి మాజీ సర్పంచ్ పులి వీరవ్వ (70) గురువారం గుండెపోటుతో మృతి చెందింది. వీరవ్వ మృతికి మంత్రి పొన్నం ప్రభాకర్, సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్‌చక్రధర్, మాజీ సర్పంచ్ స్వరూప వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కుటుంబీకులకు పరామర్శ

వీణవంక, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తండ్రి పాడి సాయినాథ్‌రెడ్డి ఇటీవల అస్వస్థతకు గురై గచ్చిబౌలిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బాధిత కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సాయినాథ్‌రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అజయ్

హుజూరాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కప్పల్‌నర్సింగాపూర్‌కు చెందిన గోస్కుల అజయ్‌ను ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

తాత్కాలిక బస్ షెల్టర్లు ప్రారంభం

ఇల్లందకుంట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇల్లందకుంట మండలంలో గురువారం రెండు బస్ షెల్టర్లను ప్రారంభించారు. మండలంలో తాత్కాలిక బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం అంకుశంపూర్ గ్రామానికి చెందిన భామండ్లపల్లి శివన్న తన తండ్రి మహాలింగం జ్ఞాపకార్థం మండల కేంద్రంతో పాటు శ్రీరాములపల్లి గ్రామంలో బస్ షెల్టర్లను నిర్మించారు. ఈ సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావులతో కలిసి శివన్న బస్ షెల్టర్లను ప్రారం భించారు. కార్యక్రమంలో మనోహర్‌రావు, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



అన్నారంలో సర్వేను పరిశీలిస్తున్న డీఆర్డీవో శ్రీధర్(ఫైల్)

మానకొండూర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. ప్రజాపాలన కార్యక్రమంలో 15,293 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఈ నెల 10నుంచి గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, ఐకేపీ సీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు 8,500 దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించామని సిబ్బంది చెబుతున్నారు. ఈ నెల 31లోగా మిగిలిన 6,793 దరఖాస్తులను పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దరఖాస్తుదారుడి ఇంటి వద్దనే మొబైల్ యాప్‌లో పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంది. కాగా కొన్ని గ్రామాల్లో నెట్ సౌకర్యం లేకపోవడంతో సర్వర్ సమస్యతో సర్వేలో వివరాల నమోదు ఆలస్యం అవుతున్నట్లు సమాచారం.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



ఇల్లందకుంటలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో పుల్లయ్య

ఇల్లందకుంట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో జిల్లెపల్లి పుల్లయ్య గురువారం పరిశీలించారు. గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో 9,441 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఇంటింటికి వెళ్లి అధికారులు దరఖాస్తులు పరిశీలించి, పూర్తి స్థాయి వివరాలు సేకరించారు.

మాదిగల సమస్యలు పరిష్కరిస్తాం

హుజూరాబాద్‌రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మాదిగల సమస్యల పరిష్కా రానికి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాడుతామని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. కందుగుల గ్రామానికి చెందిన ఇమ్మడి కిరణ్‌ను మాదిగ ఐక్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాముల ఉత్తర్వులు జారీ చేశారు.

రజక సంఘం జిల్లా కార్యదర్శిగా రాజేందర్

హుజూరాబాద్‌రూరల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన సుంకరి రాజేందర్‌ను తెలంగాణ రాష్ట్ర రజక సంఘం జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజేందర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కు అందజేత

వీణవంక, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన జంగ సతీష్ అనారోగ్యంతో నెల రోజుల క్రితం మృతి చెందగా గురువారం ఎల్ఐసీ ఇన్సూరెన్స్ బీమా పరిహారం చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి చేతుల మీదుగా సంస్థ ఏజెంట్ మార్క అంజిగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో పల్లెర్ల కిరణ్, షాబుద్దీన్, సమ్మయ్య, దూలం సురేష్ తదితరులు ఉన్నారు.

వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

రామడుగు,డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మౌన స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య కార్యక్రమం వైభవంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాసారపు పర్శరాములు, ఎడవెల్లి మధుసూదన్‌రెడ్డి, పూదారి మల్లేశం, బర్ర శ్రీకాంత్, మచ్చ గంగయ్య, రాజు, ఆనందం, దాసరి అనిల్, రేణిగుంట అశోక్, లింగంపల్లి రవి, రాజు, రత్నాకర్ తదితరులు ఉన్నారు.